క్లుప్తంగా

రేపటి నుంచి సీతారామచంద్ర స్వామి పవిత్రోత్సవాలు

నిజామాబాద్ సిటీ: నగరంలోని సుభాష్‌నగర్ రామాలయంలో ఈనెల (కార్తీక శుద్ధ ద్వాదశి శుక్రవారం) 24 నుంచి (కార్తీక శుద్ధ పౌర్ణమి) 27 వరకు సీతారామచంద్ర స్వామి పవిత్రోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్‌పర్సన్ సరళ మహేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాలు త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి పరిపూర్ణ మంగళాశాసనాలతో శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో నాలుగు రోజులపాటు జరుగుతాయని తెలిపారు. 27న మహా పూర్ణాహుతి, 81 కలశాలతో అభిషేకం, సీతారాముల కల్యాణ మహోత్సవంతో కార్యక్రమాలు ముగుస్తాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో ఉత్సవాలకు హాజరుకావాలన్నారు.

శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి



నిజామాబాద్ రూరల్: గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించాలని ఎంపీడీవో మల్లేష్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆయన జీపీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఎన్నికల నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలని వివరించారు. ఎంపీవో మధురిమ తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రకృతివనం పరిశీలన

నిజామాబాద్ రూరల్ మండలంలోని ధర్మారం (ఎం) గ్రామంలో బుధవారం పల్లె ప్రకృతి వనాన్ని ఎంపీడీవో మల్లేష్ సందర్శించారు. అనంతరం వన సేవకులకు ఆయన పలు సూచనలు చేశారు. గ్రామ కార్యదర్శికి లక్ష్యం మేర మొక్కల పెంపకం చేపట్టాలని సూచించారు.

బాలల హక్కులపై అవగాహన



నిజామాబాద్‌నాగారం: నగరంలోని పద్మనగర్ లోగల లర్నార్ స్కూల్‌లో బుధవారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మీ విద్యార్థులకు బాలల హక్కులు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కవిత, పుష్పా, ఐసీపీఎస్ సీపీవో గణేష్, సోషల్ వర్కర్ సాయిలు, చైల్డ్‌లైన్ సౌజన్య, పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చేయాలి

ఖలీల్‌వాడి: కాంగ్రెస్ గెలుపు కోసం పార్టీ శ్రేణులందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ అన్నారు. జిల్లాకేంద్రంలోని ఓ హోటల్‌లో బుధవారం ఆయన ఉమ్మడి నిజామాబాద్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఏఐసీసీ పరిశీలకులతో సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉంటున్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ టిక్కెట్ దక్కని నాయకులకు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అందరికీ సముచితస్థానం కల్పిస్తామని తెలిపారు. పార్టీ జిల్లానాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్న ఉద్యోగులు

సుభాష్‌నగర్: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న 187 మంది ఉద్యోగులు బుధవారం పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని రిటర్నింగ్ అధికారి, నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్ర కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సిబ్బంది ఎవరైనా మిగిలి ఉంటే రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవచ్చని సూచించారు. అలాగే పోలింగ్ నిర్వహణ విధులపై జిల్లా పరిధిలోని సిబ్బందికి గిరిరాజ్ కళాశాలలో రెండురోజులు శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు.

ఎమ్మెల్యే షకీల్‌పై ఫిర్యాదు



ఖలీల్‌వాడి: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాజీవ్‌గాంధీ హన్మంతుకు బుధవారం బోధన్ ఎమ్మెల్యే షకీల్‌పై డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యేతోపాటు అనుచరులు, పోలీసుల లాఠీచార్జిపై ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులపై బీఆర్‌ఎస్ నాయకులు దాడులు చేయడం సరికాదన్నారు. ఎడపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పులి శ్రీనివాస్ మాట్లాడుతూ.. బోధన్ ఎమ్మెల్యే నుంచి నాకు రక్షణ కల్పించి, చర్యలు తీసుకోవాలని తెలిపారు.

గడపగడపకు సంక్షేమ ఫలాలు అందించాం





నగరంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ అర్బన్ అభ్యర్థి బిగాల గణేశ్‌గుప్తా, బీఆర్‌ఎస్ నాయకులు.. సమావేశంలో మాట్లాడుతున్న గణేశ్‌గుప్తా

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి బిగాల గణేశ్‌గుప్తా

నిజామాబాద్‌నాగారం: సీఎం కేసీఆర్ ఆదర్శనీయమైన పాలనలో ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందించామని, నగరాన్ని అభివృద్ధి చేశానని అర్బన్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి బిగాల గణేశ్‌గుప్తా పేర్కొన్నారు. నగరంలోని 23, 6వ డివిజన్‌లలో పద్మనగర్, హనుమాన్ నగర్, వినాయక్ నగర్‌లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకి ఓటు వేసి మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరంలో శాంతియుత వాతావరణం కల్పనకు మొదటి ప్రాధాన్యతనిచ్చామన్నారు.ఐటీ హబ్ నిజామాబాద్ నగరానికి మణిహారంగా మారి, స్థానిక యువతకు సాఫ్ట్ వేర్ కొలువులు అందించమన్నారు. ఆధునిక సదుపాయాలతో వైకుంఠధామాలు నిర్మాణం చేసి అందుబాటులోకి తెచ్చామన్నారు. మరొకసారి కారు గుర్తుకి ఓటు వేసి దీవిస్తే నిజామాబాద్ నగరాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. మాజీ మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం, కార్పొరేటర్లు మల్లేష్ యాదవ్, ఉమారని శ్రీనివాస్, బీఆర్‌ఎస్ నాయకులు గుజేటి వెంకట నర్సయ్య, పాల్తీ రవి కుమార్, కులచారి సంతోష్,పుట్ట రాజేష్, చిన్నం గారి గంగారెడ్డి, పాక సురేష్, రమన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

నగరంలోని 11వ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు ఉస్మాన్ ఖాన్, నాయకులు వదూద్ అలీ, వలిఉద్దీన్, పలువురు నాయకులు బుధవారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గణేష్‌గుప్తా గులాబి కండువాలు వేసి, పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు సూదం రవిచందర్, సత్యప్రకాష్, దండు శేఖర్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

మేనిఫెస్టోలోని హామీలన్నీ నెరవేరుస్తాం

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్



గుండారంలో మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్



ధర్మారం(బి) గ్రామంలో బాజిరెడ్డి గోవర్ధన్ ఎన్నికల ప్రచార ర్యాలీ

నిజామబాద్ రూరల్/డిచ్‌పల్లి: బీఆర్‌ఎస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ ఖచ్చితంగా అమలు చేసి తీరుతామని రూరల్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఇస్తున్న ఉత్తుత్తి హామీలు అమలుకు నోచుకోవని, వారివి మోసపూరిత వాగ్దానాలని విమర్శించారు. రూరల్ మండలంలోని గుండారం, మల్కాపూర్, జలాల్పూర్, పాల్డ, ఆకుల కొండూరు, శ్రీనగర్, డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం(బి) గ్రామంలో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా బాజిరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రాన్ని అమ్మేసే పరిస్థితి వస్తుందన్నారు. తనను మూడోసారి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తారన్నారు. ఈవీఎంతో ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలో ఆయన ప్రజలకు వివరించారు. అంతకుముందు బాజిరెడ్డి గోవర్ధన్‌కు మహిళలు బోనాలు, మంగళహారతులతో స్వాగతం పలికారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, ఎంపీపీ అనూష ప్రేమ్ దాస్, సుమలత గోపాల్ రెడ్డి, మండలాధ్యక్షుడు మీసాల సుధాకర్, లక్ష్మణరావు, అంకాల గంగాధర్, శ్రీధర్, గోపాల్ నాయక్, పోశెట్టి, అశోక్ కుమార్, సంతోష్, శ్రీనివాస్‌రెడ్డి, చింత శ్రీనివాస్‌రెడ్డి, కలగర శ్రీనివాస్, గజవాడ జైపాల్, రామకృష్ణ, నాగార్జున, కృష్ణ, నారాయణరెడ్డి, మోహన్‌రెడ్డి, పద్మారావు, సోమనాథ్, సాయిబాబా, సాయన్న, ఇర్ఫాన్, బాబా, సాయిలు, సురేష్, సర్పంచ్ పత్తి మమత ఆనంద్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి మాజీ జెడ్పీటీసీ ధర్మపురి కుమారుడు శక్కరికొండ సాగర్, కొరట్‌పల్లి తండా ఉపసర్పంచ్ పల్లపు భూమన్న, వార్డు మెంబర్లు, కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు బుధవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బాజిరెడ్డి మాట్లాడుతూ.. తన మిత్రుడు ధర్మపురి కుమారుడు సాగర్ ఎన్నికల ప్రచారం కోసం తనకు రూ.50వేలు విరాళం అందజేసి పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు.

ఆరు హామీలను వంద రోజుల్లో అమలుచేస్తాం

అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్‌అలీ





మున్నూర్‌కాపు ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న షబ్బీర్‌అలీ.. ఎల్లమ్మగుట్టలో..

ఖలీల్‌వాడి: కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ హామీలను (పథకాలను) వంద రోజుల్లో అమలు చేస్తామని అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ అలీ అన్నారు. నగరంలోని ప్రగతినగర్‌లో బుధవారం మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్బన్ ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే సమస్యలను ముందుండి తీరుస్తానని తెలిపారు. డీఎస్‌తో నా సంబంధం అన్న తమ్ముల అనుబంధమన్నారు. డీఎస్‌కు బీఆర్‌ఎస్ పార్టీ ద్రోహం చేసిందన్నారు. డీఎస్ మున్నూరు కాపుల సంక్షేమం కోసం పరితపించేవారన్నారు. మున్నూరు కాపులకు చేయూతలో ముందు వరుసలో ఉంటామని, వారి కుటుంబాలకు ఆదుకునే పథకాలు తీసుకువస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ మున్నూరు కాపులకు సముచిత స్థానం కల్పించిందని, రాబోయే రోజుల్లో సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణలో దొరలపాలనను సాగనంపి, ప్రజా తెలంగాణను ఏర్పాటు చేసుకుందామని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మాజీ మేయర్ ధర్మపురి సంజయ్, సురేందర్, భక్తవత్సలం తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రపూర్ కాలనీలో ఇంటింటి ప్రచారం..

నగరంలోని వర్ని చౌరస్తా, ఇంద్రాపూర్ కాలనీలో బుధవారం షబ్బీర్ అలీ ఎన్నికల ప్రచారంలో భాగంగా స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే నగరంలోని వనురులను దోచేసి ప్రజలను పట్టించుకోకుండా భూ బకాసురుడిలా పేదల భూములు లాక్కుంటున్నాడన్నారు. కమిషన్లు వచ్చే పనులు తప్ప పేదలకు ఉపయోగపడే పనులు మాత్రం చేయడం లేదన్నారు. విద్యా, ఉద్యోగ, ఉపాధి పరిశ్రమలు తీసుకురాలేదని, కాంగ్రెస్ గెలిస్తే విద్యా, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

నిజామాబాద్ అర్బన్ బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, ఒలింపిక్ సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు గడీల రాములు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్‌అలీ పార్టీ కండువా వేసి, కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. నగరంలోని ఎల్లమ్మగుట్ట సోని ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షబ్బీర్ అలీ ఆకుల లలిత, వడ్డేపు వికాస్, ఎండల కిషన్ ఆధ్వర్యంలో బాలిపోగుల దేవితోపాటు కాంగ్రెస్ పార్టీలో 200 మంది మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. నాయకులు సంతోష్, భక్తవత్సలం, ప్రవీణ్, రత్నాకర్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ కవితకు వినతి

నిజామాబాద్‌నాగారం: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ముంబై తెలంగాణ బహుజన ఫోరం(ఎంటీబీఎఫ్) సభ్యులు బుధవారం ఎమ్మెల్సీ కవితకు ఆమె నివాసంలో వినతిపత్రం అందజేశారు. నవీముంబై, భీవండి ముంబైలో 20 లక్షలకు పైగా తెలంగాణ వలసజీవులు ఉంటారని వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కవిత మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. భూమగంగారాం, లక్ష్మణ్, నాగమణి, అశోక్, శ్రీకాంత్, అంగుళి మాలాజీ, రాజు, ప్రభాదేవి ఉన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం





నగరంలో ప్రచారం చేస్తున్న మహేష్ బిగాల, మేయర్ నీతూకిరణ్.. అర్బన్ ఎమ్మెల్యే సతీమణి లత

నిజామాబాద్‌నాగారం: నగరంలోని 21వ డివిజన్‌లో బీఆర్‌ఎస్ ఎన్‌ఆర్‌ఐ గ్లోబల్ కో–ఆర్డినేటర్ మహేష్ బిగాల బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వినాయక్‌నగర్‌లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బిగాల గణేశ్‌గుప్తా సతీమణి లత ప్రచారం చేశారు. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి బిగాల గణేశ్‌గుప్తాను గెలిపించాలని ప్రజలను కోరారు. మేయర్ నీతూకిరణ్, పంచరెడ్డి నర్సుబాయి సూరి ఉన్నారు.

సిరికొండ/మోపాల్: సిరికొండ, మోపాల్ మండలాల్లో బుధవారం బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించిన బీఆర్‌ఎస్‌ను మరోమారు ఆదరించాలని కోరారు. ఈ నెల 30న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బాజిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. ఎంపీపీ సంగీత రాజేందర్, పీఏసీఎస్ చైర్మన్ గంగారెడ్డి, సర్పంచ్ తిరుపతి, ఉపసర్పంచ్ సంతోష్, గౌస్, మహేందర్, మదన్‌లాల్ ఉన్నారు.

ఎన్నికల ఖర్చులకు విరాళం అందజేత..

సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు తలకట్ల చిన్న గంగారెడ్డి బుధవారం ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ఎన్నికల ఖర్చుల కోసం రూ.20వేలను ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్‌కు అందజేశారు. పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచ్ గంగాదాస్, ఉపసర్పంచ్ జనార్దన్, రవి, పెద్ద గంగారెడ్డి ఉన్నారు.



నర్సింగ్‌పల్లిలో..

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

మోపాల్: మండలంలోని కంజర్ గ్రామానికి చెందిన బీజేపీ యూత్ అధ్యక్షుడితోపాటు మరో 40 మంది యువకులు బుధవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి నుడా చైర్మన్ ఈగ సంజీవ్‌రెడ్డి గులాబి కండువాలు కప్పి, బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం వారు ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్‌ను కలిశారు. కిరణ్ గౌడ్, సయ్యద్ నబీ,నంద కిషోర్, క్రాంతి, వంశీ, మహేష్, రణవీర్ ఉన్నారు.

రేవంత్‌రెడ్డికి సన్మానం



ధర్పల్లి: మండలకేంద్రానికి బుధవారం విచ్చేసిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకులు భారీ గజమాలతో సన్మానించారు. అలాగే పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, రూరల్ అభ్యర్థి భూపతిరెడ్డి సమక్షంలో ధర్పల్లి మండలంలోని పలువురు బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు, ఒలింపిక్ సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు గడీల రాములు కాంగ్రెస్‌లో చేరారు. డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, మనోహర్ రెడ్డి, సుభాష్, నర్సింగరావు తదితరులు ఉన్నారు.



అన్నివర్గాల ప్రజలకు అండగా ఉంటా



నగరంలో కూరగాయలు విక్రయిస్తూ ప్రచారం చేస్తున్న ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా

- నిజామాబాద్ అర్బన్ బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా



బీజేపీ కరపత్రాలు పంచుతూ..

సుభాష్‌నగర్: అర్బన్ నియోజకవర్గంలోని అన్నివర్గాల ప్రజలకు అండగా ఉంటానని బీజేపీ అర్బన్ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా పేర్కొన్నారు. నగరంలోని 40వ డివిజన్‌లో బుధవారం ధన్‌పాల్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాలనీవాసులు, మహిళలు ఆయనకు ఘన స్వాగతం పట్టారు. కూరగాయలు అమ్మి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా ధన్‌పాల్ మాట్లాడుతూ.. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కుల, మత బేధాలు లేకుండా సబ్ కా సాత్.. సబ్ కా వికాస్.. సబ్ కా విశ్వాస్ అనే నినాదంతో ముందుకెళ్తుందని తెలిపారు. ట్రిపుల్ తలాక్ మైనార్టీ మహిళలకు వరం లాంటిదని, ముద్ర, వీధి వ్యాపారులకు రుణాలు అనేకమంది మైనార్టీలకు అందాయని గుర్తుచేశారు. మైనార్టీలకు బీజేపీ పెద్ద పీట వేస్తోందని, బీసీ ముఖ్యమంత్రి బీజేపీ నినాదమన్నారు. ఎస్సీ వర్గీకరణతో మాదిగలకు న్యాయం జరుగుతోందన్నారు. అన్నివర్గాలకు సమన్యాయం చేస్తున్న బీజేపీకి రాష్ట్రంలో అవకాశమివ్వాలని, కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ధన్‌పాల్ కోరారు. నాయకులు కోలవి అనిల్ కుమార్, గోపిడి స్రవంతిరెడ్డి, పంచరెడ్డి లింగం, సంజీవ్, విష్ణు, శశాంక్, రమేష్ పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక

సుభాష్‌నగర్: పద్మశాలి నగర యువజన అధ్యక్షుడు పెంటం జగన్, ప్రధాన కార్యదర్శి పేంటీ బాలరాజ్, కోశాధికారి శ్రీకాంత్ బుధవారం బీజేపీలో చేరారు. నగరంలోని బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా కార్యాలయంలో వారికి ధన్‌పాల్ పార్టీ కండువాలు వేసి, బీజేపీలోకి ఆహ్వానించారు. నాయకులు గజం ఎల్లప్ప, బీజేపీ నాయకులు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



సిరికొండ/ నిజామాబాద్ రూరల్: రూరల్ మండలంలోని పలువురు బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు, ముషీర్‌నగర్ ఎంపీటీసీ సెవంతనాసీలాల్, ఉపసర్పంచ్ సునీతరాజు తదితరులు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి భూపతిరెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. భాస్కర్‌రెడ్డి, చెల్లెం గంగాధర్, లియాఖత్ అలీ, ఇలియాస్, వివిధ గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. నాయకులు బాకారం రవి, సంతోష్‌నాయక్, భూపతినాయక్, ప్రవీణ్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, సదానంద్‌రెడ్డి, రాజేందర్ పాల్గొన్నారు.

సంగీత నృత్య పాఠశాలలో పేరిణి నృత్యం

నిజామాబాద్ సిటీ: నగరంలోని శ్రీ జ్ఞాన సరస్వతి సంగీత నృత్య పాఠశాలలో బుధవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పేరిణి నృత్యం, కర్ణాటక గాత్ర కచేరి, హిందూస్థాన గాత్ర కచేరి కార్యక్రమాలు నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎం సరిత తెలిపారు. స్వప్నరాణి, అనిత, జయప్రద, యోగేష్ జ్యోషి, విశ్వనాథ్ ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,400	వెండి (కిలో)	78,000
22 క్యారెట్స్	57,535		– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు	డ్రెస్సిడ్	180
	(కిలోకు)	లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	25	40	గాజరుగడ్డ	40	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	35	60
బీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	17	30
బీర్నీసుకాయ	50	70	గోబిగడ్డ	20	40
కాకరకాయ	30	60	గోబిపువ్వు	30	50
వంకాయ	10	20	బీట్‌రూట్	30	60
పాలకూర	20	40	కరివేపాకు	60	80
మెంతికూర	20	40	చామగడ్డ	40	60
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-2 సప్త సాగరాలు దాటి -10.30,4.25
మంగళవారం -1.30,7.30, 10.20

స్క్రీన్-3 టైగర్-3(హిందీ)-10.30,1.30, 7.30,10.30
మా ఊరి పొలిమేర-2(తెలుగు)-4.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 టైగర్-3(హిందీ)-12.40,7.15
మంగళవారం(తెలుగు)-4.05,10.40

స్క్రీన్-2 టైగర్-3(హిందీ)-11.45,3.10, 6.35, 10.00

స్క్రీన్-3 జనం(తెలుగు)-11.00
సప్త సాగరాలు దాటి(తెలుగు)-1.50, 10.40
అన్వేషి(తెలుగు)-5.00
మై నేమ్ ఇస్ శృతి(తెలుగు)-7.50

స్క్రీన్-4 టైగర్-3(హిందీ)-10.05
స్పార్క్ లైఫ్(తెలుగు)-1.30, 10.30
మా ఊరి పొలిమేర-2(తెలుగు)-5.00
కోడా కోలా(తెలుగు)-7.50

దేవి మా ఊరి పొలిమేర-2(తెలుగు)

నటరాజ్ టైగర్-3(హిందీ)

లలితామహల్ భగవంత్ కేసరి(తెలుగు)

విజయ్ మంగళవారం(తెలుగు)